


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం, 29 జూన్ 2025
పేజీలు 11

- ప్రైవేట్ విద్యా సంస్థలా మజాకా..?
- ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు
- ప్రైవేట్ పాఠశాల దందాను అడ్డుకునే వారే లేరు

ప్రైవేట్ పాఠశాలల వ్యాపారం
ఆకాశాన్నంటుతున్న పుస్తకాల ధరలు

- బోర్డులతో బోల్తా కొట్టిస్తున్నారు
- వివిధ పేర్లతో విద్యార్థుల నుండి భారీగా ఫీజులు వసూలు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

విద్యాహక్కు చట్టం ఎక్కడ..?
మోయలేని గుదిబండగా మారిన పుస్తకాలు

03

# అందినకాడికి.. దోచెయ్..!!

"మీరు ఇసుక దందా, భూ దందా చూసి ఉంటారు.. కానీ గార్లదిన్నె మండలలో ఇవి కాదు... వీటి అన్నింటికీ విరుద్ధంగా ప్రైవేటు విద్యా దందా కొనసాగుతోంది. ప్రైవేటు విద్యాసంస్థలా మజాకా అన్న విధంగా యాజమాన్యం వ్యవహరిస్తుంది. వారి దందాను ఆపేవారు. అడ్డుకునేదారు. లేకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల ప్రాణాలను పీల్చి పిప్పి చేస్తున్నారు. అటు పిల్లల చదువులు ఆపుకోలేక ఇటు ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారు."

**గార్లదిన్నె, మేజర్ న్యూస్**

ఒకపక్క ఫీజులు మరో పక్క స్కూల్ యూనిఫామ్లు ఇది చాలదన్నట్టు పుస్తకాలు కొనలేక సామాన్య, మధ్యతరగతి ప్రజలు, అల్లాడిపోతున్నారు. మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు వాళ్ల పాఠశాలల్లోనే పుస్తకాలు, చోటు బుక్కులు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సాయం జారీచేస్తున్నారు. పాఠశాల వద్ద అధిక రేట్లకు పుస్తకాలను విక్రయిస్తూ జేబులో నింపుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు తమకు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఇంత వందా జరుగుతున్న కనీసం ఇటు వైపు చూసే నాధుడే కరువయ్యారు. గార్లదిన్నె లో ఎక్కడ కూడా విద్యాహక్కు చట్టం ఊసే లేదు. దీంతో విద్యాసంస్థల యాజమాన్యాలు దర్జాగా వారి దందాని కొనసాగిస్తున్నారు.



నకిలీ ఈ స్టాంపుల

# కేసు ఛేదింపు

**జిల్లా ఎస్పీ జగదీష్ మీడియా సమావేశం**
**ముగ్గురుని అరెస్టు, రిమాండ్‌కు తరలింపు..**

అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : నకిలీ ఈ స్టాంప్ కేసులో కీలక మలుపు ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి రిమాండ్ తంలించారు. ముగ్గురు వద్ద పలు ఆధారాలను సేకరించిన అధికారులు, ఎస్ఆర్పీ, ఎమ్మెల్యే ప్రమేయం లేదని నిర్ధారణ చేశారు. నకిలీ ఈస్టాంప్ కేసు కీలక మలుపు తిరిగింది. ఇప్పటికే కళ్యాణదుర్గం పోలీసులు యర్రప్పతో పాటు ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వీరినుంచి కీలకమైన ఆధారాలను సేకరించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ అద్వర్యంలో అనుమానిత ప్రభుత్వ ఉపాధ్యాయులను, రియల్టర్లను కూడా విచారించారు. నాలుగు రోజుల నుంచి జిల్లాలోని పలు చోట్ల నకిలీ స్టాంపులవ్యవహారానికి సంబంధించి వివరాలు ఆరా తీశారు. ముగ్గురు నిందితులబ్యాంకు స్టేట్మెంట్లను పరిశీలించి, రికార్డులు సిద్ధం చేశారు. కళ్యాణదు ర్గానికి చెందిన మీ సేవా బాబు అలియాస్ యర్రప్ప ఈ స్టాంపులను మిగతా 3లో

రూ.100 కోట్లతో పెనుకొండలో

## ఇంటింటికీ తాగునీరు

- పెనుకొండలో రూ.62 లక్షలతో అన్న క్యాంటీన్‌కు భూమిపూజ
- రూ.5 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం
- త్వరలో రూ.1.50 సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు
: మంత్రి సవిత

08

## నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలి

- జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళల్లో గస్తీని పటిష్టం చేయాలి
- జిల్లా ఎస్పీ వి.రత్న

05





- ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం
- కేటాయించిన స్థలాని కంటే తూర్పుదిక్కున 14 అడుగులు, పడమర 2.5 అడుగుల ఆక్రమణ
- సర్వత్రా విమర్శలు

మాజీ ఎమ్మెల్యే ఇంటి నిర్మాణ

# స్థలం సర్వే

**తాడిపత్రి, మేజర్ న్యూస్**

తాడిపత్రి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సంబంధించిన ఇంటి నిర్మాణ పరిధిలోను శనివారం ఉదయం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 639, 640, 641 ఆర్ఓసీ నెంబర్ 23357/182, ఎల్ పీ నెంబర్ 151/1983, ప్లాట్ నెంబర్ రెండు నుంచి 15 వరకు, 14 ప్లాట్లకు టౌన్ ప్లానింగ్ అధికారులు సుజాత, టౌన్ సర్వేయర్ కైవల్య సాయి, మండల సర్వేయర్ రామ్మోహన్, మున్సిపల్ అధికారుల బృందం పోలీసుల సమక్షంలో సర్వే నిర్వహించారు.

04





## రాజకీయ జోష్ పెంచిన శైలూ!

- సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా కార్యాలయ ప్రారంభోత్సవం
- వేలల్లో హాజరైన కార్యకర్తలతో పార్టీ అధిష్టానం సంతృప్తి
- 20 ఏళ్ల రాజకీయ మెదడుకు మళ్ళీ పదును
- అందర్నీ కలుపుకుంటూ శైలూ మార్కుకు తహతహ

04



సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
నిజాలను నిర్భయముగా రాస్తూ..
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ..
అలుపెరుగని పోరాటం సాగిస్తూ..
19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
నేటి దిన పత్రిక సూర్య
యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టు సోదరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు..
శ్రీ ఆర్. శేషాద్రి శేఖర్ గారు
యం.టెక్.,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఎ.పి.యస్.పి.డి.సి.యల్
మీ...
జె.వి. రమేష్ E.E.
ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్ ఇంజనీర్,
అనంతపురము జిల్లా విద్యుత్ శాఖ



## అధికారులను కలిసిన జన సైనికులు

పామిడి, మేజర్ న్యూస్: మండలంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రెవెన్యూ అధికారులను శనివారం జనసైనికులు మర్యాద పూర్వకంగా కలిశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షర్మిల, రీ సర్వే డీటీ సురేఖ, ఆర్ ఐ గాయత్రిని కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల ప్రజల సమస్యల పట్ల అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ పరిష్కారానికి తమవంతు కృ షి చేస్తామని జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ పేర్కొన్నారు. ఈ కార్యక్రమ లో జనసైనికులు శ్రీనివాసులు, వేణుగోపాల్, సూర్యనారాయ, పెనన్నా ఓబులేసు, నక్కల రామాంజనేయులు, ప్రతాప్, లక్ష్మన్న, చలపతి, అఫ్జల్, రామాంజనేయులు, జగదీష్, నబీరసూల్, బాబావలి, నవీన్, సూరి, చంద్రబాబు, పవన్ కుమార్, శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడు అరెస్టు

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నారాయణస్వామి వీధి శివారు ప్రాంతంలో ఈ నెల 21న శనివారం అనుమానస్పదస్థితిలో వివాహిత రాజేశ్వరి మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కేసులో నిందితుడైన పట్టణానికి చెందిన వంగ నూరు భాస్కర్ ను శనివారం అరెస్టు చేసినట్లు సీఐ యుగంధర్ తెలిపారు. నింది తున్ని కోర్టులో హాజరు పరచగా కోర్టు ఉత్తర్వుల మేరకు రిమాండ్ కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

## వీధిలైట్లు ఏర్పాటు చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామం సర్వే నెం. 125, 126 లో నేషనల్ హైవే పక్కన గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న బేడ బుడగల జంగం కులస్తుల కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ బేడ బుడగ కులస్తులు అందరూ పేదవారని, స్టీల్ సామాన్లు, బిందెలు, ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకొని జీవనం సాగిస్తుంటారని, దాదాపు 100 మంది కుటుంబాల జీవనం ఉంటున్న ఆ కాలనీలో విద్యుత్ సౌకర్యం లేక రాత్రివేళ చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆ కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆర్డీటి సంస్థ పరిరక్షణకు చర్యలు తీసుకోండి..




కూడేరు మేజర్ న్యూస్: మహనీయుడు ఫాదర్ ఫెర్రర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి)అనంతపురం జిల్లాలో 1969 సంవత్సరంలో చిన్న చినుకుగా మొదలైన ఈ మహా యజ్ఞం నేడు దాదాపు మూడు జిల్లాల్లో విస్తరించి పేదల పాలిట సంక్షేమ ప్రదాయినిగ మారింది.ఆరోగ్యం బాలేదు మన ఆర్డీటి ఉంది,చదువు కోవాలనుంది మన ఆర్డీటి ఉంది,ఇల్లు కట్టుకోవాలని ఉంది దానికి మన ఆర్డీటి ఉంది,ప్రతి పెద్దవాళ్లకు ఆర్డీటి సంస్థ అండ ఉంది. కనుక కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ నిలిపివేయడంతో ప్రస్తుతం జిల్లాలో లక్షలమంది ఇబ్బంది పడుతున్నారని కావున కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేసి ఆర్డీటి సేవలు తిరిగి కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ కలిసి విజ్ఞప్తి చేశారు.

# విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయండి

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు పట్టణం పరిటాల శ్రీరాములు కల్యాణమండపం నందు గుంతకల్లు నియోజకవర్గం క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జు మరియు కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారంతో మన రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు కూడా చక్కగా అమలు పరుస్తున్నారని అన్నారు. మొన్నటికి మొన్న పేద విద్యార్థుల కోసం తల్లికి వందనం పథకం అమలు చేసి ఇంట్లో ఎంతమంది చదివే పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద తల్లుల ఖాతా లో డబ్బులు జమ చేశారన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అవ్వతాతలకు పెన్షన్ రూ.4000లు ఇచ్చారు. అలాగే మహిళలకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ లు కూడా అమలు చేశారని తెలిపారు. అలాగే త్వరలో రైతన్నలకు కూడా అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేస్తామని తెలిపారు. సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి హామీ అమలు పరుస్తారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ప్రభుత్వం చేసిన పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ప్రజలకు చేసిన మంచిని అభివృద్ధి కార్యక్రమాలను క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు మరియు నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్ మండల పార్టీ అధ్యక్షుడు రామన్న చౌదరి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బివిస్ కృష్ణారెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కె సి హరి, రాష్ట్ర యాదవ్ ఫెడరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,తలారి మస్తానప్ప, అంజి, గుమ్మనూరు వెంకటేశులు, బొల్లు శ్రీనివాస్ రెడ్డి, మరియుగుంతకల్లు నియోజకవర్గం కూటమి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతానికి కృషి చేస్తాం



పామిడి,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మా మోహన్ కృష్ణ, చీమల రాముయాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం వీరి ఎన్నికపై తెలుగు తమ్ముళ్ల సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం శ్రమించిన కార్యకర్తలకు గుర్తింపు లభించిందన్నారు. ఎన్నడూ లేని విధంగా కమిటీల్లో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నూత నంగా ఎన్నికైన వారికి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకరౌచౌదరి, గౌస్ పీరా, సంజీవ కుమార్, మహమ్మద్ రఫీ, మాలిక్ బాషా, శ్రీరాములు, సుంకప్ప, మారుతీరెడ్డి, రంగనాయ కులు, ప్రతాప్ యాదవ్ , ఓబుల క్రిష్ణయ్య యాదవ్, గంపమల్లయ్య, గోపాల్, నిరంజన్. తదితరులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా ఆలయ భూముల బహిరంగ వేలం

### దేవదాయ శాఖకు ఏడాది కౌలుకు అదనంగా సమకూరిన ఆదాయం రూ.1లక్ష44వేలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని పురాతన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ భూముల కౌలుకు నిర్వహించిన బహిరంగ వేలంలో తీవ్రమైన పోటీ నెలకొనడంతో దేవదాయ శాఖకు ఏడాదికి రూ.1,44,400ల గతం కంటే అదనపు ఆదాయం సమకూరినట్లు నట్లు సమూహ దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం పామిడి సమూహ దేవాలయ అధికారి అంగదాల కృష్ణయ్య పర్యవేక్షణలో ఆలయ భూముల కౌలుకు బహిరంగ వేలం నిర్వహించారు. రేణుమాకులపల్లి గ్రామం సర్వే నంబర్ 103 లో 09.67 సెంట్ల భూమికి బహిరంగ వేలం నిర్వహించగా గ్రామంలోని రెండు వర్గాల రైతులు తీవ్రంగా పోటీపడ్డారు. చివరిగా రూ.1,62,400ల చొప్పున వేలం పాట పాడి ఇరువర్గాలు సరి సగం భూమిని ఒక ఏడాదికి కౌలుకు చేసుకునే హక్కును దక్కించుకున్నారు. గతంతో పోలిస్తే దేవాదాయ శాఖకు అదనంగా రూ. 1,44,400ల భారీ ఆదాయం సమకూరిందని దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె. విజయ్ కుమార్, పర్యవేక్షణ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నాగరాజు, రేణుమాకులపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 1,60,000 ఐఫోన్ కొనివ్వలేదని తల్లితో అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన బీటెక్ విద్యార్థి

### తల్లిదండ్రుల ఫిర్యాదుతో పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్న పోలీసులు.




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరం లోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దాదు అనే బీటెక్ విద్యార్థి ఐఫోన్ కొనివ్వలేదని తన తల్లిపై అలిగి శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెళ్లిపోయాడు మధ్యాహ్నం రెండు గంటల వరకు ఫోన్ రింగ్ అయిందని తర్వాత స్విచ్ ఆఫ్ అవడంతో రెండు గంటల ప్రాంతంలో మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు మూడవ పట్టణ సీఐ శాంతి లాల్ తెలియజేశారు

## వివిధ కేసులలో పట్టు బడిన మద్యం ధ్వంసం చేసిన పోలీసులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ గోవింద నాయక్ పర్యవేక్షణలో శనివారం పట్నం ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది మద్యంను ధ్వంసం చేశారు. పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన మద్యం సీజ్ చేయడం జరిగిందని, పట్టుబ డిన మద్యంతో పాటు 58 లీటర్ల ను మద్యంను మలకవేముల గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. జిల్లా పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంయుక్తకంగా ప్రజలను చట్ట విరుద్ధంగా మద్యం నిల్వ చేయకూడదని, అలాంటి సంఘటన లకు పాల్పడే వారి గురించి స్థానికులు పోలీసులకు సమా చారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆశ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కదిరి,మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో రూరల్ జిల్లా పరిధిలో 40, అర్బన్ పరిధిలో 6 ఆశా కార్యకర్తల పోస్టుల్ ఖాళీ ఉన్నాయని, ఈ పోస్టులకు అర్హులైన వారు ఈ నెల 30వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు దరఖాస్తులను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఆ గ్రామ సచివాలయం లో అందజేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశా ఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం తెలిపారు. జూలై 4 నుంచి ఏడవ తేదీ వరకు అప్లికేషన్ల పరిశీలన, 8 న ప్రొవిజనల్ లిస్ట్ విడుదల, 8 నుంచి 10 వరకు అభ్యం తరాల పరిశీలన, జూలై 11న ఫైనల్ లిస్ట్ విడుదల చేసి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నారాయుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. చెన్న రాయుడు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం ఐదు కల్లు సదాశివ భవన్ లో చెన్న రాయుడు విలేకరులతో మాట్లాడారు. పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో వైఫల్యం చెందినట్లు విమర్శించారు. కూలీలకు సక్రమంగా బిల్లులు జమ చేయకుంటే వారి కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 8 వారాల కాలంగా బిల్లులు జమ



కాకపోవడంతో కూలీలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను తక్షణమే వారి ఖాతాలకు జమ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏడాదిలో 200 రోజులు పనులు కల్పించాలని, కూలీలకు రోజుకు రూ.700ల వేతనం ఇవ్వాలని కోరారు. కనీసం క్షేత్రస్థాయిలో తాగునీటి సౌకర్యం, ప్రథమ చికిత్స సామగ్రి, నీడ ఏర్పాటు కు చర్యలు చేపట్టకపోతే ఎలాగన్నారు. జిల్లా స్థాయి అధికారులు ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారి స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. మొహరం పండుగ సందర్భంగా ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నారాయుడు డిమాండ్ చేశారు. లేదంటే ఉపాధి కూలీల తరుపున వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు విస్తృత చర్యలు

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని కాలనీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు విస్తృత చర్యలు చేపట్టినట్లు మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శనివారం పంచాయితీ పరిధిలో ని అంబేద్కర్ నగర్, నెహ్రూ నగర్ కాలనీల్లో పరిశుభ్రత పనులకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కాలనీల్లోని మురుగు నీటి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు తొలగించి వాటిని శుభ్రం చేశారు. కాలువల్లో మురుగునీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను తొలగించారు. ప్రధాన రహదారి పక్కన, ప్రధాన కూడళ్లలో వేపుగా పెరిగిపోయిన కంప చెట్లు, పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి అక్కడ పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పరిసరాల పరిశుభ్రత పై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తమ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు ఎక్కడా నీటి నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. లేదంటే దోమల వ్యాప్తి పెరిగి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, పెద్ద రామాంజనేయులు, మహేష్, టి సి నాగరాజు, చిన్న రామాంజనేయులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్డీటి సంస్థ పరిరక్షణకు చర్యలు తీసుకోండి..

### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ మీను లలితమ్మ

**కూడేరు మేజర్ న్యూస్:** మహనీయుడు ఫాదర్ ఫెర్రర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి)అనంతపురం జిల్లాలో 1969 సంవత్సరంలో చిన్న చినుకుగా మెదలైన ఈ మహా యజ్ఞం నేడు దాదాపు మూడు జిల్లాల్లో విస్తరించి పేదల పాలిట సంక్షేమ ప్రధాయినిగ మారింది.ఆరోగ్యం బాలేదు మన ఆర్డీటి ఉంది,చదువు కోవాలనుంది మన ఆర్డీటి ఉంది,ఇల్లు కట్టుకోవాలని ఉంది దానికి మన ఆర్డీటి ఉంది,ప్రతి పెద్దవాళ్లకు ఆర్డీటి సంస్థ అండ ఉంది. కనుక కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ నిలిపివేయడంతో ప్రస్తుతం జిల్లాలో లక్షలమంది ఇబ్బంది పడుతున్నారని కావున కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేసి ఆర్డీటి సేవలు తిరిగి కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ కలిసి విజ్ఞప్తి చేశారు.

# మీడియా హౌస్‌పై దాడి చేయడం హేయమైన చర్య...

### టీడీపీ రాష్ట్ర నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని మహాన్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్య అని రాష్ట్ర టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యం లో పత్రికలకు, మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని.. ఏద్కైనా వ్యతిరేక వార్తలు మీడియాలో వచ్చే కథనాలపై అభ్యంతరాలుంటే వాటిని సంబంధిత వ్యక్తులు మీడియా ద్వారా ఖండించాలన్నారు. లేదా న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకా రం వెళ్లాలి కానీ.. ఇలా దాడులకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండిరచాలని, అందు కు కారకులైన వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న డిమాండ్ చేశారు.

# మాజీ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి సతీమణి మృతి

### సంతాపం తెలియజేసిన మెట్టు గోవింద రెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో గరుడచేడు గ్రామంలో శనివారం వైసీపీ నేత మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి భార్య మాజీ సర్పంచ్ విజయలక్ష్మి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి శనివారం మృతురాలి స్వగృహం నందు ఆమెకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మెట్టు గోవింద్ రెడ్డి విజయలక్ష్మి మంచి మనసున్న మనిషిని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి తట్టుకునే శక్తి ధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డిని సమదాయించి ఓదార్చారు. మెట్టు గోవింద్ రెడ్డి వెంట మారంపల్లి మారన్న, ఆది, సద్గురు పాటిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి, రచ్చ మర్రి, హల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

# వైకాపా మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆలీబాషా



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల అసెంబ్లీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మర్తాడు ఆలీభాషాని నియమి స్తూ ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్బంగా ఆలీభాషా మాట్లాడుతూ శింగనమల నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరియు మైనార్టీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం వుంచి తనకు ఈ పదవి కేటాయించిన మాజీ సీఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి,పదవి రావడానికి సహకరించిన వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి,శింగనమల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త సాకే శైలజనాథ్ , ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి మరియు వైకాపా నాయకులు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ ఈ స్టాంపుల కేసు ఛేదింపు

▸▸ మొదటి పేజీ తరువాయి



ఫొటోషాప్ ట్యాంపర్ చేసి, ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ చెల్లింపులో అక్ర మాలకు పాల్పడిన విషయం తెలిసిందే. దీనిపై ఇటీవలే ఎస్ఆర్సికంపెనీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో టూటౌన్ పోలీసులు నిందితులు యర్రప్ప, ఆయన భార్య భార్గవి, మరో వ్యక్తి మోహనన్ను అదుపు లోకి తీసుకున్నారు. ఈ నకిలీ స్టాంపుల కుంభకోణం రాజకీయ రంగుపులుము కోవడంతో కేసు అనేక మలుపులు తిరిగింది. ఈ క్రమంలోనే ఇటీవల ఈ కేసును టూటౌన్ నుంచి కళ్యాణదుర్గం పోలీస్టేషనుకు బదిలీచేశారు. నిందితులను సైతం అక్కడికి తీసుకెళ్లి మరిం త విచారణ చేసినట్టు చేశారు. ఈ వ్యవహారంలో ఎస్ఆర్సి ప్రమే యం, ఎమ్మెల్యేప్రమేయం లేదని పోలీసులు స్పష్టతకు వచ్చారు మీసేవాబాబుతో పాటు, ఇతర నిందితులను అరెస్టు చూపించి, రిమాండు పంపారు.

# అందినకాడికి.. దోచెయ్..

▸▸ మొదటి పేజీ తరువాయి

**నియంత్రణ ఏది? :** మండలం కేంద్రంలో గుర్తింపు పొందిన పాఠశాలలు ఎన్ని ఉన్నాయి. అందులో ఉన్న వాటిలో విద్య వ్యాపారం అడ్డు అదుపు లేకుండా పోతుంది. స్టేట్ సీబీఎస్సీ, ఒలంపియాడ్, హైటెక్ తదిత బోర్డు లు పేరిట ఫీజులు దోపిడీ ఎదోచగా జరుగుతున్న పర్యవేక్షణ గాని నియంత్రణ గాని మచ్చుకైనా కనిపించడం లేదు. నాణ్యమైన విద్య బోధన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తల్లిదండ్రులు నమ్మబలుకుతూ గత ఏడాది కంటే 50 నుంచి నోరు శాతం వరకు ఎక్కువ ఫీజులు వసూలు చేసే ప్రణాళికను పాఠశాల యజమాన్యం అమలు చేస్తున్నాయి. అయితే ప్రైవేటు విద్యాసంస్థలను నియంత్రణ పరిధిలో లేదంటూ మండల విద్యాశాఖ అధికారి చెబుతున్నారు. ఫీజులు వ్యవహారమంతా ఆ స్కూల్ యజమాన్యం చూసుకుంటుందని మండల విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు. ఏఏ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి ఇంత వసూలు చేస్తుందో, ఏఏ పాఠశాల రిజిస్టర్ అయ్యాయి, మరిన్ని వాస్తవ ఆధారాలతో పాఠకుల ముందుకు నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ తీసుకురాబోతోంది.

# రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం 9వ వార్షిక మహాసభ




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో శ్రీ అవధూత ఎర్రి తాత దేవాలయం ఆవరణంలో మండల రైతు ఉత్పత్తుల దారుల పరస్పర సహాయక సహకార సంఘం వార్షిక మహాసభ శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శిరీష అధ్యక్షత వహించగా, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ నుండి ముఖ్య అతిథులుగా ఏఎల్పి కో - ఆర్డినేటర్ రిజ్వానా, ఏంటిఎల్ భవాని, ఎఫ్పిఓ రమేష్ , సిఈఓ లు హరీష్, గాయత్రి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై వి మల్లారెడ్డి సందేశం చదివి వినిపించారు. అనంతరం కోఆర్డినేటర్ రిజ్వానా మాట్లాడుతూ వాటాదారులు వారు పండించిన పంటలు కనీసం మూడు క్వింటాళ్లు ఎఫ్పిఓ కు అమ్మాలని, అదేవిధంగా కనీసం ఒక్కొక్క వాటాదారుడు ఎఫ్ పి ఓ నుంచి వెయ్యి రూపాయలు వ్యాపార లావాదేవీలు జరపాలని, అనంత సమృద్ధి ప్రోడక్ట్ పైన వాటాదారులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే తొమ్మిది సంవత్సరాల కిందట రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం ప్రారంభమైందని మొదటిగా ఐదు లక్షలతో లావాదేవీలు ప్రారంభించగా, ఈ సంఘం అభివృద్ధి చెందుతూ 9 సంవత్సరాల్లో మూడు కోట్ల లావాదేవీలు జరపగా 9 సంవత్సరాలకు 15 లక్షలు నికర లాభం వచ్చిందని తెలిపారు. ఇంకా ఈ సంఘాన్ని, సంఘ సభ్యులతో కలిసి మరింత అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూ విసికి మెరిట్ స్కాలర్షిప్ చెక్ అందజేత

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల పూర్వ విద్యార్థులు అయిన ప్లాన్జేరి శంకర నారాయణ 1970 పూర్వ విద్యార్థి మెకానికల్ విభాగం, విద్యార్థినుల మెరిట్ స్కాలర్ షిప్ కోసం 12.84 లక్షల రూపాయలు విరాళంగా చెక్కు ను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు చేతులు మీదుగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా 2024 వ సంవత్సరంలో చేరిన ఈ డబ్ల్యూఎస్ విద్యార్థినులకు ఆరు బ్రాంచుల కు, 2023 సంవత్సరం లో చేరిన విద్యార్థినులకు ఎన్సిసి బి సర్టిఫికేట్ ఉండి, మెరిట్ ప్రాతిపదిక మీద మొత్తము 12 మందికి విద్యార్థులకు ఈ డబ్బు అందచేస్తారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఎఫ్ఏ అండ్ ఏఎం డైరెక్టర్ ఆచార్య పి. సుజాత, శ్రీ ప్లాన్జేరి పౌండేషన్ తరపున వచ్చిన సంఘమిత్ర జేఎన్టీయూఏ విశ్రాంత ఆచార్యులు వి. శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా రామయ్య తాత ఆరాధన మహోత్సవం

### భక్తాదుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామ సమీపంలోని తాతయ్య గుడిలో శ్రీ రామయ్య తాత వారి 47వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రామయ్య తాత సమా ధికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి పూలతో అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శివ,వెంకటేశ్వర, ఆంజనేయ స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తాదుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి అంతా స్వామివారి భక్తుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించను న్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మట్లగుంది గ్రామస్తులు మరియు స్వామివారి భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో వే డుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శ్రీ లక్ష్మీ సమేత నరసింహ స్వామి మూల మూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. సతీ సమేత స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి స్వామి వారిని బాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, రాఘవేంద్ర,దండా వెంకటేశులు, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# జాకీ స్థానంలో రేమండ్ సంస్థ

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### 330 కోట్ల పెట్టుబడులతో.. 3వేల మందికి ఉపాధే లక్ష్యం

### ఇచ్చిన మాట ప్రకారం గార్మెంట్స్ సంస్థను తీసుకొచ్చాం

### రాప్తాడును పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం.. ఎమ్మెల్యే సునీత

**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గానికి ప్రఖ్యాత గార్మెంట్స్ పరిశ్రమ రేమండ్ సంస్థ రాబోతోంది. గతంలో జాకీ పరిశ్రమ వచ్చిన ప్రాంతంలోనే ఈ పరిశ్రమ రానుందని అనంతపురం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ స్థాపనకు ఆ సంస్థ ముందుకొచ్చిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్న సమయంలో అధికారం మారడంతో ఆ పనులు అక్కడితో ఆగిపోయాయన్నారు. తమకు కమీషన్లు ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు జాకీ సంస్థను బెదిరించడంతో వారు హైదరాబాద్ కు వెళ్లి యూనిట్ ను ఏర్పాటు చేశారన్నారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో మేము మరో గార్మెంట్స్ సంస్థను తీసుకొస్తామంటూ ఐదేళ్ల పాటు కాలం గడిపారన్నారు. కానీ తాము ఎన్నికల ముందు చెప్పినట్టుగా జాకీ పరిశ్రమను తిరిగి రప్పించడం లేదా అదే స్థానంలో ఆ స్థాయికి తగ్గ పరిశ్రమను తీసుకొస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రఖ్యాత రేమండ్ సంస్థ తమ యూనిట్ ను జాకీ స్థానంలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. రాప్తాడు దగ్గర



26.87 ఎకరాలను ఎకరా రూ. 20 లక్షల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం స్థిర మూలధన పెట్టుబడి (ఎఫ్సీఐ) కింద రూ.330 కోట్లను పరిగణనలోకి తీసుకుని.. దానిపై ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించిందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 3వేల మందికి పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. రేమండ్ సంస్థ రాప్తాడుకు వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. దీంతో పాటు ఇటీవల దాదూలూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించామని.. ఇక్కడికి కూడా అనేక కంపెనీలను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అలాగే చెన్నేకొత్తపల్లి ప్రాంతంలో కూడా 4వేల ఎకరాలు ఉందని.. ఇక్కడ రైతులను ఒ?ప్పించి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. ఓవైపు హంద్రీనీవా ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు ఇంకో వైపు పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న నాలుగేళ్లలో ఇవన్నీ పూర్తి చేసే విధంగా పని చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే ఇంటి నిర్మాణ స్థలం సర్వే

▸▸ మొదటి పేజీ తరువాయి

వారు సమగ్ర సర్వేను నిర్వహించి ఎల్ పీ నెంబర్ 151/83 నిర్దేశించిన కొలతలు పరిశీలించగా ప్లాట్నెంబర్ 2, 15 ఇంటి యజమాని కేతిరెడ్డి రమాదేవి, కేతిరెడ్డి పెద్దారెడ్డి అనువారు వారికి కేటాయించిన స్థలానికి కాకుండా తూర్పు దిక్కున 14 అడుగులు, పడమర దిక్కున 2.5 అడుగులు ఆక్రమించుకున్నారని మున్సిపల్ అధికారులు గుర్తించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 2021 మార్చ్ 16వ తేదీన తన ఇంటి ప్లాన్ మంజూరు కోసం 257.36 చదరపు మీటర్ల స్థలం నందు ఇంటి నిర్మాణం చేపడతామని అనుమతి నంబర్ 1007/0260/బీ/టీ ఎం సి/బి హెచ్ ఎ/2020 గా డీమ్డ్ అప్రూవల్ పొందారని తెలిపారు. కానీ వారు నిర్మాణం చేసిన కొలతలు అధికంగా ఉన్నాయని అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారి ఆ ప్లాన్ ను పెండింగ్లో పెట్టడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటివరకు పెద్దారెడ్డికి తెలియదని మున్సిపల్ అధికారుల వద్ద వాపోయారు. ఈ అంశానికి సంబంధించి స్థలం ఆక్రమణతో పాటు ఇంటి నిర్మాణాన్ని కూడా ప్లాన్ అప్రూవల్ లేదని మున్సిపల్ అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. సెల్లార్ లో 936 చదరపు అడుగులు నిర్మాణం అనాథరైజేడ్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎల్ఆర్ నంబర్ 146/ఎస్ ఆర్ ఓ తాడిపత్రి, 2024 ద్వారా తెలియజేయడం జరిగిందని తెలిపారు.

# రాజకీయ జోష్ పెంచిన శైలూ!



### సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా కార్యాలయ ప్రారంభోత్సవం

### వేలల్లో హాజరైన కార్యకర్తలతో పార్టీ అధిష్టానం సంతృప్తి

### 20 ఏళ్ల రాజకీయ మెదడుకు మళ్ళీ పదును

### అందర్నీ కలుపుకుంటూ శైలూ మార్కుకు తహతహ

**శింగనమల, పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:** ఎదిగిన కొద్దీ వదగమని అన్న పాట బహుశా ఆయన్ను చూసి పాడారేమో. రాజకీయంగా ప్రజా సేవలో ఎంత ఎదిగినా ఏనాడు గొప్పలకు పోకుండా గతం గతహా నేనెప్పుడూ సామాన్యుడినే అనే ఆయన భావన ఆయనకంటూ ఓ మార్కును ఓ బ్రాండ్ ను ఏర్పరిచింది. రాజకీయాల్లో 20 ఏళ్లకు పైబడి అనుభవం ఉన్న ఏనాడు ఆ అనుభవాన్ని వ్యక్తి స్వార్థానికి ఉపయోగించకుండా తాను ఎక్కడ ఉన్నా ఆ ప్రాంతల అభివృద్ధి కోసం పాటుపడిన మహానేతగా డాక్టర్ శైలజనాథ్ తనకంటూ ఓ గుర్తింపుని తెచ్చుకున్నాడు.

### రాజకీయ జోష్ పెంచిన శైలూ

ఇక రాడు, ఆయన రాజకీయ చాప్టర్ క్లోజ్, తమకు ఇంకా ఎదురు లేదు అన్న వారి వాదనలకు చెల్లు చీటీ పాడేలా సరికొత్త రాజకీయ జోష్ డాక్టర్ శైలూ పెంచినట్లు కనబడుతుంది. అది కూడా ఆయన సొంత గడ్డయిన సింగనమల నియోజకవర్గం లో మళ్లీ సరికొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టాడు. ఎవరు ఊహించని విధంగా వైసిపి పార్టీ అధినేతలను ఆలోచనలో పడేసేలా సింగనమల నియోజకవర్గం కేంద్రంలో వేలాదిమంది కార్యకర్తలను సమీకరించుకొని పార్టీ కార్యాలయాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం చేయడంతోనే ఆయన ప్రత్యర్థి పార్టీలకు ఒకింత వెన్నులో వణుకు పుట్టిందని చెప్పవచ్చు. మళ్లీ అచ్చోటనే తన రాజకీయ చాణిక్యతను ప్రదర్శించనున్నట్లు స్పష్టంగా కనబడుతుంది. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన చేసిన ... మంచి పనులు నియోజవర్గ అభివృద్ధిలో నేటికీ అలాగే చెక్కుచెదరకుండా అక్కడి శిలాఫలకాల్లో కనిపిస్తాయి. ఒక నియోజకవర్గమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా శైలుకు అభిమానులు ఎక్కువే అన్నది చెప్పక తప్పడం లేదు. అంతటి రాజకీయ చతురత కలిగిన వ్యక్తి సింగనమల నియోజకవర్గం లో పూర్తిస్థాయిలో తిష్ట వేసి పనిచేస్తే ఇక అక్కడి ప్రజలే ఊహించుకోవాలి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో. అధికార కూటమి ప్రభుత్వనీకి మాత్రం శైలు మాటల తూటాలతో ముచ్చమటలు పట్టించడం ఖాయమన్న వాదన వైసీపీ పార్టీలో ప్రస్తుతం దుమారం రేగుతుంది. నియోజవర్గంలో జరిగే తప్పిదాలను కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఇక ఎండగట్టడం కూడా ఖాయమని, ఆపదలో ఉన్న ప్రజలకు అన్యాయమైన ప్రజలకు శైలు నిత్యం అందుబాటులో ఉంటాడు అన్న చర్చ కూడా ఆ నియోజకవర్గ ప్రజల్లో జోరందుకుంది.

## గన్‌మేన్‌లకు ఫైరింగ్‌పై తర్ఫీదు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పీఎస్వోలకు (గన్ మేన్ లకు) నిర్వహిస్తున్న రిఫ్రెష్ కోర్సులలో భాగంగా ఈరోజు మన్నీల ఫైరింగ్ రేంజ్ లో ఫైరింగ్ పై ప్రాక్టీస్ చేయించి తర్ఫీదునిచ్చారు. ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం కొనసాగింది. ఈకార్యక్రమం లో ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్, మగ్బూల్ పీఎస్వోలు పాల్గొన్నారు.

## గోపూజ.. వేద పరీక్షలు వేద పారాయణము

### - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: శ్రీ ఖాద్రీ క్షేత్ర బ్రాహ్మణ సమైక్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ జనార్ధనానంద సర స్వతీ వేద విద్వన్మహా సభలలో రెండవరోజు ఉదయం గోపూజ కార్యక్రమంతో ప్రారంభమై వేదప రీక్షలు వేద పారా యణము నిర్వహిం చారు. కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మహాసభలకు హాజరై, మాట్లాడుతూ మహో న్నత మైన ఆధ్యాత్మిక మహాసభలు కదిరిలో మొట్టమొదటి సారిగా జరుపుకోవడం చాలా శుభపరిణామని తెలిపారు. ధర్మం నాలుగు పాదాల మీద నడవాలంటే వేదాలు, ఉపనిషత్తులు, పురా ణాలు తదితర అంశాలపై ఎంతో ప్రావీణ్యంగల వేద పండితులు, మఠా ధిపతులు ఉండటం ట్టేనని పేర్కొన్నారు. తదనంతరం వేద పండితుల ఆశీర్వా దాలు పొందారు. సాయంత్రం శ్రీ ఖాద్రీ క్షేత్ర బ్రాహ్మణ సమైక్య మహిళా సంఘ సభ్యు లచే స్తోత్ర పారాయ ణం నిర్వహించారు. తదుపరి సామవేద, అధర్వ వేద విద్వాం సులచే వేదస్వస్తి, తదనంతరం శ్రీ కుప్పా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి, అవధాని, ప్రిన్సిపాల్, ధర్మగిరి వేద పాఠశాల వారి సభాధ్యక్షతన సభ నిర్వహించారు. చివరగా శ్రీ బ్రహ్మశ్రీ డా. మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రిచే ధార్మిక ప్రవచనం కార్యక్రమం జరిగింది.

## వైద్య ఖర్చులకు రూ.20 వేలు ఆర్థిక సాయం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవలం తాండాకు చెందిన వెంకటరమణ నాయక్ కుమారుడు నవీన్ నాయక్ ఇటీ వల విద్యుత్ షాక్ గురై ఎడమ చెయ్యి పూర్తిగా దెబ్బ తినడంతో పాటు తీవ్ర గాయాలకు చికిత్స పొందుతున్నాడు. విషయం వందేమాతరం టీం దృష్టికి తీసుకురావడం తో స్పందించిన వందే మాతరం టీ శనివారం వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేలు రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో వందే మాతరం టీం సభ్యులు తమ్మిశెట్టి రవీంద్ర, కొండ రమేష్, కొండ భాస్కర్, సంకు వెంకటరమణ, బాగేపల్లి అశోక్, నవీన్ బాలు, షాకీర్ , భుక్య రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే విద్యార్థి.. ఒక ఉపాధ్యాయుడు

### - మూసివేత దిశగా కంబదపల్లి ప్రాథమిక పాఠశాల

### - తల్లికి వందనం డబ్బులు జమ కావడంతో ప్రైవేట్ స్కూల్‌లపై తల్లిదండ్రులు ఆసక్తి



అగళి మేజర్ న్యూస్: ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలు సాధారణంగా కనిపిస్తాయి. కానీ అగళి మండలంలో ఓ పాఠశాలలో ఒకే విద్యార్థికి ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా అగళి మండలంలోని కంబదపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఒక విద్యార్థికి ఒకే టీచర్ పాఠం చెబుతున్నారు. 4 వ తరగతిలో చదువుతున్న విద్యార్థిని వర్షిణికి ఒకే టీచర్ రవి పాఠాలు చెబుతున్నారు. ఈ గ్రామంలోని నాలుగవ తరగతికి చెందిన విద్యార్థులు 7మంది ని ప్రక్కనున్న గ్రామం మధుడి గ్రామంలోని తేజా విద్యా మందిరం కాన్వెంట్ కు పంపుతున్నారు. మిగతా 14 మంది విద్యార్థులు మధుడి ప్రభుత్వ పాఠశాలకు వెళు తున్నారు. కంబదపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థిని నాలుగవ తరగతి చదువుతున్న వర్షిణికి కోసం ఒక వంట మనిషి జయమ్మ కు రూ. 3000, పాఠశాల స్వీపర్ సునీతకు రూ.6000, ఒక ఉపాధ్యాయుడు రవి కు నెలకు రూ.36,000 జీతం ఇస్తూ ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది. అగళి మండలంలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు తమ పిల్లల భవిష్యత్తు కోసం తమ కుటుంబాలను సిరా, హిందూపురం, మడకశిర తదితర పట్టణాల్లో నివాసం ఉంచి తమ పిల్లలను కార్పోరేట్ కళాశాలలో చదివిస్తూ ఉన్నారు. దీన్నే ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు సైతం తమకు ఎలాగో తల్లికి వందనం కింద రూ.13 వేల రూపాయలు పడుతున్నాయి కదా మా పిల్లలు కూడా మంచి ప్రైవేట్ స్కూలుకు చేర్పిస్తామని ఆసక్తి చూపడం కొ స మెరుపు. కావున ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపకపోవడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలి

### - జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళల్లో గస్తీని పటిష్ట చేయాలి - జిల్లా ఎస్పీ వి.రత్న



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. పుట్టపర్తి, కదిరి, హిందూపురం , పెనుగొండ సబ్ డివిజన్ లలో ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ , , ఎస్సీ ,ఎస్టీ, పోక్సో లోకదాలత్, పొలిటికల్ కేసులపై జిల్లా ఎస్పీ సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ కార్డ్ న్ /పర్స్, పల్లెనిద్రలు (నైట్ హాల్ట్) గ్రామ సందర్శనలు చేపట్టి నేరాలు తగ్గించే విధంగా చూడాలన్నారు. రాత్రి పూట గస్తీలు బాగా చేయాలన్నారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వేలి ముద్రలను సేకరించి, వాటిని నేర రికార్డులతో సరిపోల్చి నేరగాళ్ళను పట్టుకోవాలన్నారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలన్నారు. లోకదాలత్ కేసులను త్వరగా పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణకు గట్టిగా పనిచేసి పోలీస్ ప్రతిష్ట పెంచే విధంగా చూడాలని ఎస్పీ సూచించారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో డీఎస్పీలు విజయ కుమార్ ,శివన్నారాయణ, కె.వి మహేష్ ,నరసిం గప్ప, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్బిసిఐ శ్రీనివాసులు, సిఐలు , ఎస్సైలు , ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీల కౌన్సెలింగ్ గందరగోళం

### - మెరిట్‌ను పక్కన పెట్టి ఎమ్మెల్యేల సిఫార్సులకే పెద్దపీట
### - కౌన్సెలింగ్‌ను బహిష్కరించిన వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగులు
### - మెరిట్ ప్రకారమే కౌన్సెలింగ్‌లో స్థానాలు కేటాయించాలని ఆందోళన





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్లు బదిలీలల్లో గందర గోళం నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు శనివారం అనంతపురం ఇన్చార్జి డిడి బి రామాంజనేయులు, సత్యసాయి జిల్లా డిడి శివ రంగ ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. తొలుత కౌన్సెలింగ్ కు దివ్యాంగ వెల్ఫేర్ అసిస్టెంట్లకు పిలిచారు. ఆ తర్వాత స్పౌజ్ కేటగిరి వెల్ఫేర్ అసిస్టెంట్లను కౌన్సెలింగ్ కు పిలవగా పిలవగా 27వ ర్యాంకు వద్ద ఇందులో మెరిట్ ప్రకారం ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ అనంతపురం రూరల్ పరిధిలో ఒక సచివాలయంకు స్థానం కేటాయించాలని కోరగా, కౌన్సిలింగ్ లో అధికారులు అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలలో ఖాళీ స్థానాలు లేవని చెప్పడంతో, ఆ వెల్ఫేర్ అసిస్టెంట్ మెరిట్ ప్రకారం తన ముందు ఎవరూ లేరని, ఆస్థానం ఖాళీ లేదని ఎలా బ్లాక్ పెడతారని ప్రశ్నించారు. దీంతో సచివాలయ ఉద్యోగులు అందరూ కూడా మెరిట్ ప్రకారం కాకుండా దగ్గర స్థానాలకు ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులకే ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీంతో మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, సిఫార్సు లేఖలను పూర్తిగా పక్కన పెట్టేసి మెరిట్ ప్రకారమే నిబంధనల ప్రకారం పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ అసోసియేషన్ నాయకులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు కౌన్సెలింగ్ ను బహిష్కరించి అంబేద్కర్ భవన్ ఎదుట బైఠాయించారు. నిబంధనలకు విరుద్ధంగా సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తూ.... మెరిట్ లో సీనియారిటీ జాబితాలో ఉండే ఉద్యోగులకు అన్యాయం చేసి ఇష్టారాజ్యంగా దూరం సామాన్లు కేటాయిస్తే ఉద్యమిస్తామని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసేందుకు వెల్ఫేర్ అసిస్టెంట్లు అందరూ ర్యాలీగా వెళ్లగా.... ఆ తర్వాత ... అప్పటికే సమయం 7 గంటలు కావడంతో కౌన్సిలింగ్ రేపు ఆదివారం నిర్వహిస్తామని అధికారులు తెలియజేశారు.

**సిఫారసులలో కొందరికి పెద్దపీట వేశారా?**

వెల్ఫేర్ అసిస్టెంట్లు బదిలీలలో కౌన్సిలింగ్ అనంతపురం రూరల్, రాప్తాడు, శింగనమల మండలాల్లో ఖాళీ చూపకుండా... మిగిలిన స్థానాలు ఎంచుకోవాలని చెప్పడంతో.... దీంట్లో అన్ని తప్పనిసరిగా సిఫార్సులకే ఇచ్చారా, ఇంకా అనేకమంది ఎమ్మెల్యేలు సిఫార్సులు తెచ్చారు... వారికి స్థానాలు ఎలా కేటాయిస్తారు? దీంట్లో తమకు అనుకూలమైన వారికి దగ్గర స్థానాలు కేటాయించారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# సోలార్‌తో విద్యుత్ బిల్లును ఆదా చేసుకోండి

**-పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి**

**-రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సునీత పిలుపు**



**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్:** ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై ఆమె విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై గృహ వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇళ్లను గుర్తించాలన్నారు. గృహాలతో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు తదితర వాటిపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించుకునేందుకు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాయితీని పొంది ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవచ్చునన్నారు. కనీసం పది చదరపు మీటర్లు లేదా వంద చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. నెలకు 120 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తే రూ.1000కి పైగా బిల్లు వస్తోందని.. అయితే సోలార్ రూఫ్‌టాప్‌తో రూ.338కి ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 2 కిలోవాట్ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 శాతం, 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని, 3 కిలోవాట్ వరకూ రూ.78 వేల వరకూ కేంద్ర ప్రభుత్వం రాయితీగా అందిస్తుందన్నారు. ఈ పద్ధతిలో ఇంటి పైకప్పు నుంచే విద్యుదుత్పత్తి చేసుకోవచ్చని... ఇంటి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన విద్యుత్తుతో అదనపు ఆదాయం పొందే అవకాశం లేకపోలేదన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, త్వరలోనే నియోజకవర్గంలో మండలాల వారిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే సునీత తెలియజేసారు.

## నాణ్యమైన విద్యను బోధించండి

**- నోటు పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** భావితరానికి భంగారు భవిష్యత్తును అందించే దిశగా ఉపాధ్యాయులు బాధ్యత వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండలంలోని బొమ్మక్కపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలోని 68 మంది విద్యార్థులకు బోయపాటి ప్రకాష్ ఆర్థిక చేయూతతో శనివారం ఎమ్మెల్యే విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజినేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదింటి పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించాలని సూచించారు. తరచుగా విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశ పరచి విద్యార్థుల ప్రోగ్రెస్ ను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. స్థానిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన బోయపాటి ప్రకాష్ ను ఆదర్శంగా తీసుకుని మేధావులు కూడా తమవంతు విద్యాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దురాక్రమణకు ఇదే నిదర్శనం

**తాడిపత్రి వైస్ చైర్మన్ షేక్షావలి**

**కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం**

**అనుమతులు లేకుండా ఇళ్ళ నిర్మాణం**

**అత్యంత దారుణం అంటూ మండిపాటు**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిర్మించిన ఇంటి నిర్మాణం పూర్తిగా దురాక్రమణకు నిదర్శనమని తాడిపత్రి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షేక్షావలి, మాజీ వైస్ చైర్మన్ రహీం, తెలుగుదేశం నాయకులు గంగరాజు రామచంద్రాలతో కలిసి శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తన ఇష్టానుసారంగా ఇంటి నిర్మాణాల్ని చేశారని మండిపడ్డారు. తాము 37 ల వరకు అధికారంలో ఉంటామని ఎలాంటి అనుమతులు కూడా అవసరం లేదనే ధీమాతో ఇలాంటి వ్యవహారానికి వారు తెర లేపారని మండిపడ్డారు. లేఅవుట్ పరిధిలో అన్ని అనుమతులు తీసుకొని మున్సిపాలిటీ పరిధికి సంబంధించి వారు అందించిన ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా వాటిని పూర్తిగా తుంగలోకి తొక్కి ఆక్రమణలతో ఇల్ల నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. పెద్దారెడ్డి తాడిపత్రిలోకి వస్తే ఫ్యాక్షన్ మళ్లీ మొదలవుతుందని ఒక కారణంతో ఆయనను తాడిపత్రి ప్రాంతంలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నామని తెలిపారు. కానీ వారి కుమారుడు ప్రస్తుతం కౌన్సిలర్ గా ఉన్న వ్యక్తి ఎందుకు రాజకీయం చేయడం లేదంటూ ప్రశ్నించారు. అంతేకాకుండా ఇస్తానుసారంగా మాట్లాడడం కాదని మండిపడ్డారు. వారి కార్యకర్తలకు అండగా నిలవాల్సి వస్తే ఆయన ఎందుకు నిలబడడం లేదంటూ ప్రశ్నించారు. కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం స్వార్ధ ప్రయోజనాలతో మొత్తం ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించే దిశగా వారు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. అన్ని వర్గాల వారు మీ ఇంటికి కొలతలు పడుతున్నారని ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అనే వాస్తవాన్ని గ్రహించుకోవాలని తెలిపారు. అధికార అండతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ ఎప్పటికీ చెరిగిపోతనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు.



## క్షేత్రస్థాయిలో టిడిపి బలోపేతానికి వార్డు కమిటీలు

**-వార్డు కమిటీలు ప్రజాసేవకు పునరంకితులు కావాలి**

**- టిడిపి నాయకులు సందా రాఘవ, నాగూర్ హుస్సేన్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** క్షేత్రస్థాయిలో వార్డు కమిటీలు ఎంపిక ద్వారా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కమిటీలు పునరంకితులు కావాలని టిడిపి నాయకులు సంద రాఘవ, నాగుర్ హుస్సేన్ పిలుపునిచ్చారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు,ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలననుసరించి ధర్మవరం పట్టణంలో గల 11,12 వార్డులలో వార్డు కమిటీలు నాగూరు హుస్సేన్, సంద రాఘవ కొత్తపేట ఆది, పురుషోత్తం, అశోక్, షాహిర్ స్టార్ సమీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వార్డు కమిటీ సభ్య లుగా ఎన్నికైన వారు ప్రజాక్షేత్రంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని,వార్డులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే వారి వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా వార్డు కమిటీ సభ్యులు కృషి చేయాలని వార్డు కమిటీకి సూచించారు.వార్డులలో పదవులు రాని వారు ఎటువంటి అసంతృప్తికి గురి కానవసరం లేదని అటువంటివారిని ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లి,పట్టణ కమిటీలలోను,పట్టణ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలలోను చోటు కల్పించడం జరుగుతుందని నాయకులు అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీని వార్డులలో బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## గొర్రెలు, మేకల పెంపకం ఆదుకుంటుంది..

**- టిడిపి సీనియర్ నాయకుడు ప్రభాకర్ చౌదరి**

**-గొర్రెలలో నట్టల నివారణకు టీకాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** గొర్రెలు మేకల పెంపకం ఎంతో మందిని ఆదుకుంటుంది అని రామగిరి మండలం టిడిపి సీనియర్ నాయకుడు ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో గొర్రెల పెంపకం దారులకు నట్టల నివారణ మందులను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు మేకలు అనారోగ్యాల బారిన పడకుండా ఈ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని, వాటి పోషణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షుడు మురళి యూనిట్ ఇంచార్జ్ ఎం నారాయణ చౌదరి బూత్ కన్వీనర్ సీనియర్ నాయకులు అయ్యన్న చౌదరి ఎన్ శ్రీనివాసులు శ్రీరాములు పంచాయతీ వెటర్నరీ అసిస్టెంట్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## 3రోజులుగా చీకటిలో రెడ్డిచెరువుపల్లి ప్రజలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని రెడ్డిచెరువుపల్లి గ్రామంలో గత 3రోజులుగా చీకటి అలుముకుంది. గ్రామంలో ఉన్న 2 ట్రాన్సఫార్మర్ లు కాలిపోవడంతో కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కరెంట్ లేదా గ్రామ ప్రజలుసర్పంచ్ విద్యుత్ అధికారుల దృష్టి కి తీసుకెళ్లిన పట్టించు కోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. గత కొంత కాలంగా మా సమస్యలు సర్పంచ్ పట్టించుకోలేదన్న విమర్శలు పంచాయతి వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. స్థానిక టిడిపి నాయకులు అధికారులపై వత్తిడి చేయడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి ట్రాన్స్ఫుర్మర్లను మరమ్మతు చేయించి విద్యుత్ పునరుద్ధరించారు.

## ఏకల్ విద్యాలయ శిక్షణా తరగతులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల స్థానిక శివాలయంలో ఏకల్ ( అభియాన్ ) శ్రీ సత్యసాయి అంచల్ విద్యాలయ ఆచార్య మాతాజీలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగించే సిలబస్ ను వారికి బోధించడం జరిగింది. గోరంట్ల పెడబల్లి పుట్టపర్తి నుంచి మాతాజీలు హాజరైనారు. కోలాటంతో బాటు అభినయాలు చేయడం జరిగింది. ప్రాథమిక దశలో వున్న విద్యార్థులకు సంస్కారంతో బాటుగా దేశభక్తి సాంప్రదాయాల గురించి మాతాజీలు ఆయా గ్రామాల్లో సాయంత్రం రెండు గంటల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అంతరించిపోతున్న కళలలు కోలాటం జానపద అభినయాలు పిల్లలకు నేర్పించడం జరుగుతుంది. ఈ ఏకల్ అభియాన్ శిక్షణా తరగతులకు సత్యసాయి అంచల్ అభియాన్ ప్రసాద్, గోరంట్ల సంచ్ సాధక్ రామ్మోహన్ రెడ్డి, అధ్యక్షులు నరెద్దుల రాజారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్ఆర్జి పాఠశాలలో ఘనంగా విద్యార్థి నాయకత్వ బాధ్యతల స్వీకరణ వేడుక



హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్ : రూరల్ మండల పరిధిలోని కిరికెర ఎల్.ఆర్.జి పబ్లిక్ పాఠశాల యందు విద్యార్థి నాయకత్వ బాధ్యతలను స్వీకరించే వేడుక జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అర్జున్ వరదరాజు సీఈవో అరువు ప్రో అకాడమీ నుండి విచ్చేసారు. ఈ వేడుకలో భాగంగా కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు తొడిగి, వారికి బాధ్యతలను అప్పగించి, పాఠశాల వార్షిక పుస్తకావిష్కరణ చేశారు. ముఖ్య అతిథి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ బాధ్యతలను ఇక్కడ, బయట కూడా నిర్వర్తించాలని తెలియచేసారు. పాఠశాల సెక్రెటరి బాల సుందరం మాట్లాడుతూ నూతన పాఠశాలలో సాంకేతిక బోధనతో పాటు ముఖ్యంగా విశాల రసాయన, భౌతిక ప్రయోగ శాలలను ఇవ్వడం జరిగిందని అన్నారు . పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.బి. భారతి మాట్లాడుతూ పిల్లలో నూతనోత్తేజాన్ని నింపడానికి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ నిఖిల్ గోవింద రామమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు ఆందోళన



పుట్టపర్తి. మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్యదర్శులు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కార్యాలయం ఎదుట రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఐవిఆర్ఎస్ కాల్స్ డేటా ప్రకారం ప్రతి గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శుల పనితీరును నిర్ణయించడం సరైనది కాదన్నారు. గ్రీన్ అంబాసిడర్ జీతాలు తక్కువగా ఉన్నందున చాలాచోట్ల పనికి రావడం లేదని, వారికి సరైన వేతనం కల్పించి పంచాయతీ కార్యదర్శుల ద్వారా పనిచేసే విధంగా చూడాలన్నారు. సచివాలయ రేషనలైజేషన్ లో భాగంగా మిగిలిన ఉద్యోగులను గ్రామపంచాయతీలకు కేటాయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు అనేక సర్వేలను కేటాయించడంతో తీవ్ర ఒత్తిడికు గురవుతున్నారని, సచివాలయ సిబ్బందిపై పూర్తి అధికారాలు కార్యదర్శులకు ఇవ్వాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గల గ్రామపంచాయతీలలో ఉదయం 6 గంటలకు విధులకు వెళ్లడానికి మహిళలు మరియు వికలాంగులు ఇబ్బంది పడుతున్నారని ఆ సమయాన్ని 10 గంటల నుంచి చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ విజయ సారధికి కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు.

# ఆర్ఐఎస్ఐ నుండి సిఐగా రాఘవేంద్ర యాదవ్ పదోన్నతి



అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 28: మండల పరిధిలోని కె శివరం గొల్ల హట్టి గ్రామానికి చెందిన రాఘవేంద్ర యాదవ్ వైయస్సార్ కడప జిల్లా రైల్వే కోడూరు నందు ఆర్ ఐ ఎస్ఐగా విధులు నిర్వహించి రిజర్వుడ్ సిఐగా పదోన్నతి పై అనంతపురం కు బదిలీపై రావడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు. మాట్లాడుతూ పదోన్నతి పొందడం చాలా ఆనందంగా ఉందని తన కుటుంబీకులు ఉపాధ్యాయుడు గుమ్మన్న, స్నేహితులు శివ కుమార్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ గిరీష్, లైన్మెన్ హరీష్, 108 మూర్తి మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలానే ఉన్నత స్థానాలను పొంది మన గ్రామానికి మన మండలానికి మంచి పేరు తీసుకొని, ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని వారికి ఇవే మా అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ దుర్గాదేవి వీరభద్ర స్వాములు ప్రత్యేక అలంకరణలో దర్శనం



లేపాక్షి, మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దేవా లయంలో శనివారం ప్రత్యేక అలంకరణలో శ్రీ దుర్గాదేవి అమ్మవారు, వీరభద్ర స్వామి భక్తులకు దర్శన మిచ్చారు. భక్తు లు అధిక సంఖ్యలో దేవాలయంకు రావ దంతో సందడి నెల కొంది. అలాగే తీర్థప్ర సాదాలు, ఆశీర్వా దాలు భక్తులు స్వీకరించారు. లేపాక్షి శిల్పకళ సంపద అద్భుతమని సంతో షం వ్యక్తం చేశారు.

# వైయస్సార్సీపి కార్యకర్త గుండుమల మంజునాథ్‌కు అండగా నిలబడదాం

## - ఆర్థిక సాయంగా 5వేల రూపాయల అందజేత - జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుండుమల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కార్యకర్త దళిత మంజునాథ్ కు అండగా ఉంటామని జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి తెలిపారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈ రలక్కప్ప ఆదేశాల మేరకు శనివారం కార్యకర్త మంజునాథ్ సతీమణి సంధ్యను వారు పరామర్శించి, ఆమెకు ధైర్యం చెప్పారు. అనంతరం అక్రమ కేసులో అ రెస్ట్ అయిన మంజునాథ్ కు ఉండగా నిలబడతామని ఆమెకు వారు భరోసా కల్పించారు. అనంతరం ఆర్థిక సాయంగా 5000 రూపాయలను మంజునాథ సతీమణి సంధ్య కు వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం మడకశిర పోలీసులు మంజునాథను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపడం దారుణం అన్నారు. గుండుమల గ్రామానికి చెందిన దళిత మంజునాథ్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాలో చురుగ్గా పాల్గొనడంతో కూటమి ప్రభుత్వం నాయకులు మంజునాథను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపించారన్నారు. ఇప్పటికైనా. కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు మానుకొని సంక్షేమ పథకాలు అమలుపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమానిపల్లి నరసింహమూర్తి తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాలూకా వైఎస్ఆర్సిపి కమిటీ విభాగం అధ్యక్షులు సికిందర్ నరసింహ, టిడి పల్లి రంగనాథ్ ,తిప్పే స్వామి, కురుబ మంజు, గుండుమల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని దో న్ని కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఉపాధ్యా యులు ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో ఇతర మండలాల పాఠశాల లకు బదిలీ కావడం జరిగింది. శనివారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల ను గ్రామస్తులు, నాయకులు దుశ్శాలువలు కప్పి పూలమాలలు వేసి, మెమోటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. పలువురు వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన నుంచి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిం చడం అభినందనీయమని ఉపాధ్యా యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం గీత, గ్రామ సర్పంచ్ రాగినేని సరస్వతి, స్కూల్ కమిటీ చైర్మన్ సుధా రాణి, నాయకులు నాగరాజు నాయుడు, ఆలం సాబ్, వెంకట రమణ, రామకృష్ణ, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి సివిల్స్ రైట్స్ డే

## - తహసిల్దార్ నారాయణస్వామి

ముదిగుబ్బ ,మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని ముక్తాపురం తండాలో పౌర హక్కుల దినోత్స వాన్ని శనివారం నిర్వహించినట్లు తాసిల్దార్ నారాయణ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తాసిల్దార్ నారాయణ స్వామి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థా యిలో పరిశీలించి, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై వారి నుండి సమా చారం సేకరించడం జరుగుతుందని, ఏ విభాగానికి చెందిన సమస్యలను ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. సరియైన రహదారి, లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సక్రమంగా వీధిలైట్లు లేక రాత్రివేళ బయ టకు రావడానికి భయపడుతున్నామని, సక్రమంగా త్రాగునీరు అందక ఇబ్బందుల గురి అవుతున్నామని, రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామ సులి సందర్భంగా అధికారుల దృష్టికి తెచ్చారు. అలాగే గ్రామంలో స్మశాన వాటికి ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కా రానికి చర్యలు తీసు కుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారి రమణప్ప, ఏఎస్ఐ నాగభూషణ, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ . ఆశా కార్యకర్తలు పలువురు వీఆర్వోలు, వీఆర్ఏలు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# క్షయవ్యాధి పట్ల అప్రమత్తత అవసరం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని కనిసెట్టిపల్లి గ్రామంలో క్షయ వ్యాధిపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిటిసి సూపర్వైజర్ అబీద్ భాష ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 అందజేస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సీ వై పరీక్షలు నిర్వహించారు.వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు.

# బిజెపి నాయకుల సమావేశం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మండలం అధ్య క్షుడు వీరాంజనే యులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. కేంద్రంలో అధికారం లోకి వచ్చి బిజెపి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం గా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమా నికి జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, అమడుగూరు మండల అధ్యక్షుడు వేమనారాయణ, జయచంద్ర రెడ్డి, ఆకుతోటపల్లి కృష్ణప్ప, బోడిద్దుల వారి పల్లి, సున్నంపల్లి గంగారెడ్డి, మేకల వెంకటరమణ అంజనప్ప, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళాలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో నూతనంగా పునర్ నిర్మాణాత్మకంగా నిర్మింపబడుతున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణం కై తమ వంతు సేవగా కండక్టర్ ఆదినారాయణ కుటుంబ సభ్యులు 25 వేలు,సుంకారపు సూర్యనారాయణ వారి దంపతులు రూ.10,116లు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



# రూ.100 కోట్లతో పెనుకొండలో ఇంటింటికీ తాగునీరు

## - పెనుకొండలో రూ.62 లక్షలతో అన్న క్యాంటీన్‌కు భూమిపూజ

## - రూ.5 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం

## - త్వరలో రూ.1.50 సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు : మంత్రి సవిత

**పెనుకొండ మేజర్ న్యూస్ :** అమృత్ 2.0 పథకంలో భాగంగా పెనుకొండ పట్టణంలో రూ.100 కోట్లతో ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రూ.5 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించనున్నామని, మరో రూ.2 కోట్లతో పెనుకొండ ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేయడంతో పాటు పరికరాలు అందజేయనున్నామని తెలిపారు. పెనుకొండ పట్టణంలో రూ.1.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రూ.62 లక్షలతో ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్ కు ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నాంన్నారు. పేదలకు మూడు పూటలా కడును నింపాలన్న సదుద్దేశంతో అన్న ఎన్టీఆర్ పేరు మీద 2014-19లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. తరవాత వచ్చిన జగన్ రెడ్డి ఆ క్యాంటీన్లను మూసివేశాడన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అన్న క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయని మంత్రి తెలిపారు. కొత్తగా మరికొన్ని అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందన్నారు. దీనిలో భాగంగా రూ.62 లక్షలతో పెనుకొండలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### కార్యకర్తలు కాలరు ఎగరేసేలా పాలన

కేవలం ఏడాది కాలంలోనే కూటమి నాయకులు, కార్యకర్తలు కాలరు ఎగరేసేలా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. ఉచిత ఇసుక, 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశామన్నారు. పోలవరం, అమరావతి రాజధాని పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రానికి



లక్షల కోట్ల రూపాయల విలువ చేసే పరిశ్రమలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా సామాజిక పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

### పెనుకొండ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నా...

పెనుకొండ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటునేలా పాలన సాగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేనంతగా శాసనసభ ఎన్నికల్లో తనకు 33,800 ఓట్లకు పై చిలుకు మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని పెనుకొండ పట్టణంలో చేపట్టామన్నారు. అమృత 2.0 పథకంలో భాగంగా పట్టణంలో రూ.100 కోట్లతో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీటి అందించున్నామన్నారు. రూ.5 కోట్లతో పెనుకొండలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించనున్నామన్నారు. రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులతో స్థానిక ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేయడంతో పాటు పరికరాలు అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎన్నో ఏళ్లు ఎదురుచూసిన రైల్వే స్టేషన్ రోడ్డును ఇప్పటికే నిర్మించామని, కోనాపురం రోడ్డుకు భూమి పూజ చేశామని, త్వరలో పనులు చేపట్టనున్నామని తెలిపారు. పట్టణంలో రూ.1.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తను దృష్టిలో పెట్టుకుని, ఐటీఐని ఏర్పాటు చేశామని తెలిపారు. తన తండ్రి, మాజీ మంత్రి రామచంద్రారెడ్డి నిర్మించిన విద్యుత్ పోల్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రూ.6 కోట్లతో టీటీడీ కల్యాణమండపం నిర్మించనున్నామన్నారు. నూతన ఆర్టీసీ డిపో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రూ.16 కోట్లతో ఎన్టీఆర్ స్మార్ట్ సిటీకి భూమి చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రులు లోకేశ్, నారాయణకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

### మూడేళ్ల నుంచి అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నా...

ఆర్థిక ఇబ్బందులున్నా... గత ఎన్నికల ముందు నుంచి పెనుకొండ పట్టణంలో సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తూ వస్తున్నానని మంత్రి సవిత తెలిపారు. మూడేళ్ల నుంచి రోజుకు 400ల నుంచి 500ల మంది పేదలకు కడుపు నిండా భోజనం పెట్టామన్నారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ నాయకులు ఈ అన్న క్యాంటీన్ ను అడ్డుకోడానికి ఎన్నో కుట్రలు పన్నారని మంత్రి మండిపడ్డారు. తొలుత అంబేద్కర్ సర్కిల్ వద్ద అన్న క్యాంటీన్ నిర్వహించగా తొలగించారని, తరవాత తన సొంత స్థలంలో ఏర్పాటు చేయడంతో ఏమీ చేయలేక పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, మున్సిపల్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



# రేషన్‌బియ్యం అక్రమ రవాణాపై విజలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

## - 200 ప్యాకెట్ల బియ్యం స్వాధీనం

## - ముగ్గురు పై క్రిమినల్ కేసులు నమోదు

అనంతపురం క్రైమ్. మేజర్ న్యూస్ : అనంతపురము ప్రాంతీయ నిఘా అమలు అధికారి ప్రసాద్ వారి ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలసి విజలెన్స్ అధికారులు అనంతపురము NH-44 నందు, సోమలదొడ్డి గ్రామము దగ్గర వాహన తనిఖీ చేసి కర్ణాటక రాష్ట్రమునకు లిఅక్రమ రవాణా చేయుచున్న 200 ప్యాకెట్లు బియ్యముతో పాటు వాహనమును జప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం బి. మహబూబ్ బాష, తహశీల్దారు కార్యాలయం, అనంతపురము మండలంకి స్వాధీనపరచడం జరిగినది. తదుపరి నిందితులు (1) బి. శంకర్ (డ్రైవరు), ఆదోని మండలం, కర్నూల్ జిల్లాబీ (2) చిన్నా (హెల్పర్), ఆలూరు మండలం, కర్నూల్ జిల్లా మరియు (3) బియ్యము యజమాని అయిన రాజశేఖర్, ఆదోని మండలం, కర్నూల్ జిల్లా లపై అనంతపురము రూరల్ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయించడమైనది. సీఐ కే. శ్రీనివాసులు ఎఈఈ ఎల్. రవీంద్రనాథ్ సీఎస్‌డిటి మహబూబ్ బాష, అనంతపురము మండలం సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం దుకాణల ఆకస్మిక తనిఖీ

## - యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకే మద్యాన్ని విక్రయించాలి..

## - జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీరామ్

**మడకశిర,మేజర్ న్యూస్:** జిల్లాలోని మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలో అక్రమ కర్ణాటక మద్యం, నాటు సారా అమ్మకాలు, కల్లు దుకాణాలను అరికట్టాలని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మడకశిర ప్రాంతానికి సరిహద్దు ప్రాంతంగా కర్ణాటక ఉండడంతో ఈ ప్రాంతంలో అక్రమ కర్ణాటక మద్యం, కల్లు దుకాణాలు, నాటు సారా అమ్మకాలను అరికట్టాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళి కిషోర్ కు, సిబ్బందికి ఆయన సూచించారు. అక్రమంగా కర్ణాటక మద్యం




విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని అదేవిధం గా నాటు సారా,కల్లు దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీరామ్ స్టేషన్ సిబ్బందికి సూచించారు. అనంతరం పట్టణంలో నిర్వహిస్తున్న రెండు మద్యం దుకాణాలను వారు తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకు మాత్రమే యజమా నులు మధ్యాన్ని విక్రయించాలని అదేవిధంగా యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన సమయం వరకు మాత్రమే అమ్మకాలు జరపాలని మద్యం దుకాణాల యజమానులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీరామ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

## నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### - విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్



హిందూపురం మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్ పరిమితికి మించి బస్సులలో విద్యార్థులను తరలిస్తున్న భాష్యం పాఠశాల ప చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబివిపి ఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, వైయస్సార్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కదిరిష్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా నడుపుతున్న భాష్యం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ ఆ బస్సులలో పరిమితి ని మించి ఓవర్ లోడ్ గా విద్యార్థులను ఎక్కించుకొని వెళుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు .ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు స్పందించి ఈ రకంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న భాష్యం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆర్టీవో కార్యాలయంలో ఏవో ఇనాయతుల్లా కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

### - ఏఐటియుసి నాయకులు డిమాండ్




హిందూపురం మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలను అప్గ్రేడ్ చేస్తూ ప్రమోషన్లు పంచాయతీ కార్యదర్శులుగా విధుల నిర్వహిస్తున్న సీనియర్లు కు పదోన్నతులు కల్పించాలని, 15 వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వచ్ఛ భారత్ కార్మికులకు ఇప్పటికీ నెలలు తరబడి జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే గ్రామపంచాయతీ కార్యదర్శులు పనితనం ఎంతో అవసరమని గ్రామ పంచాయతీల కు నిధులు కొరత వెంటాడుతున్నదని అయితే ఇప్పటికీ కొన్ని చోట్ల అప్పులు చేసి కార్మికులకు జీతాలు చెల్లిస్తున్నారని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, సర్పంచులు పంచాయితీ నిధులు లేక అభివృద్ధి పనులను చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కారం చేసి గాంధీ కలలు కన్నా విధంగా పల్లెలు అభివృద్ధే దేశం అభివృద్ధి అని దేశానికి పల్లెలు పట్టు కొమ్మ లని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, అధ్యక్షులు జబివుల్లా, ఉపాధ్యక్షులు సమీవుల్లా, కమల్ ,సహాయ కార్యదర్శులు నౌషాద్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం 13 వేలు విద్యార్థికి అందజేత

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో తల్లికి వందనం పథకం సంబంధించిన 13 వేల రూపాయలు ఒక విద్యార్థి డబ్బులు మరో తల్లి అకౌంటు లోకి జమ కావడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన కొండూరు సావిత్రమ్మ కు 9వ తరగతి చదువుతున్న చంద్రకళ,6వ తరగతి చదువుతున్న మధుసూదన్ అనే ఇద్దరు విద్యార్థులకు చెందిన తల్లికి వందనం పథకం కింద 26 వేల రూపాయలు జమ కావడం జరిగింది. అయితే వారి ఇద్దరితో పాటు మరో విద్యార్థి తోపుదుర్తి చంద్రకళ డబ్బులు కూడా ఆమె ఖాతాలోకి జమకావడం జరిగింది. తోపుదుర్తి మునెమ్మ కూతురు 9వ తరగతి విద్యార్థిని తోపుదుర్తి చంద్రకళ కు చెందిన తల్లికి వందనం 13 వేల రూపాయల కూడా కొండూరు సావిత్రమ్మ అకౌంట్లో జమ కావడం జరిగింది. వారి ఖాతాలో జమ అయిన 13వేల రూపాయలు బ్యాంకు ద్వారా డ్రా చేసి విద్యార్థినికి శింగనమల సచివాలయంలో వీఆర్వో తాతయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది.వారిని సచివాలయ సిబ్బంది అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# రైతుల ఆనందమే చంద్రబాబు లక్ష్యం

### - ఉచిత కంది విత్తనాలు పంపిణీలో ఎమ్మెల్యే కాలవ



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రైతు కుటుంబాలు ఆనందంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామంలో శనివారం జరిగిన ఉచిత కంది విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు కాలవ శ్రీనివాసులు రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. సాధారణంగా వేరుశనగలో అంతర్ పంటగా ఆముదం, కందిని ప్రతి 7 సాల్లల్లో ఓ సాలు వేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఒకవేళ ఏదైనా కారణంతో పంట నష్టపోతే మరో పంట ద్వారా కనీసం పెట్టబడి ఖర్చుయినా దక్కుతుందన్న ఉద్దేశంతో రైతులు ఈ విధానాన్ని అనుసరి స్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది సాగును ప్రోత్సహించాలన్నే ఉద్దేశంతో ప్రతి రైతుకు నాలుగు కిలోలు చొప్పున కంది విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించా రన్నారు. ప్రస్తుత సీజన్లో అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ.1.07కోట్లు, రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.11.90 లక్షల విలువైన విత్తన కందులు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది మంచి పంటలు పండించి అధిక దిగుబడితో ప్రతి రైతు లాభాలు గడించాలని ఆశాభావం వ్యక్తపరిచారు. రైతు కుటుంబాలు ఆనందంగా జీవించాలనే సంకల్పంతో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సబ్సిడీ పథకాలను తిరిగి ప్రారంభిస్తోందన్నారు. రైతుల ప్రయోజనం కోసం గత టీడీపీ ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా 117 పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. వైకాపా పాలనలో వాటన్నింటినీ నీరుగార్చారని ఆరోపించారు. అంతే కాకుండా రాష్ట్రంపై రూ.10లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపిందన్నారు. బయట ఎక్కడ అప్పులు కూడా పుట్టకుండా రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో... ప్రభుత్వాన్ని అభివృద్ధి వైపు నడిపించటం ఎంత కష్టమో అర్థం అవుతోందన్నారు. కూటమిపై విశ్వాసంతో గత ఎన్నికల్లో ప్రజలు అనూహ్య మెజార్టీ ఇచ్చారన్నారు. ఆ విశ్వాసాన్ని నిలుపుకోవడానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిరంతరం శ్రమిస్తు న్నారన్నారు. కేంద్రం వద్ద తనకున్న పలుకుబడి, అనుభవంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకుపోతున్నారన్నారు. గ్రామాల్లో సీసీ రహదారులు గోకులం షెడ్లు ఏర్పాటు చేసు కొంటున్నామన్నారు. పాడి రైతులకు సబ్సిడీ పై పశుగ్రాసం అందచేయటం జరుగుతుందన్నారు. పల్లె ప్రాంతాల అభివృద్ధికి, ముఖ్యంగా రైతుల జీవితాల్లో వెలుగులు నింపటానికి గతంలో ఆగిపోయిన అనేక పథకాల అమలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మీ అందరి ఆశీసులు ఎల్లవేళల ఉండాలని కోరారు. కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, వైస్ ఛైర్మన్ దానవేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న, మండల కన్వీనర్ గిరి మల్లప్ప, టిడిపి యువ నాయకుడు బేలోడు సంజీవ, వీరాపురం సర్పంచ్ నాగరాజు,తహసీల్దార్ రజాక్ వలి , ఎంపీడీవో బి. రామకృష్ణ, చెన్నప్ప, సదాశివ, వ్యవసాయ శాఖ అధికారులు ఐటిడిపి మండల అధ్యక్షులు బిటిపి రవిచంద్ర టిడిపి కార్యకర్తలు నాయకులు,పాల్గొన్నారు.

# ఉనికి కాపాడుకునేందుకే వైకాపా పాట్లు...

- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుతో సెన్సేషనల్ సక్సెస్ అవుతుంటే జీర్ణించుకోలేక విమర్శలు..
- వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జలపై ఆ పార్టీ నేతలకే నమ్మకం లేదు...
- పాత్రికేయుల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు



**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** విధ్వంసకర పాలనతో విసిగిపోయిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైకాపా ని చీత్కరించుకుంటే గడిచిన ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైంది.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుతో సెన్సేషనల్ సక్సెస్ అవుతుంటే జీర్ణించుకోలేక తన ఉనికి కోసం వైసిపి పదరాని పాట్లు పడుతోంది. బుక్కరాయసముద్రంలో నిర్వహించిన వైకాపా సభ కూడా కేవలం ఉనికిని కాపాడుకునేందుకు మాత్రమే పరిమితమైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నరసా నాయుడు అన్నారు. శనివారం అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తగదునమ్మా అంటూ కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వస్తే ఆ పార్టీ నేతల్లోనే సజ్జలపై విశ్వసనీయత కనిపించలేదన్నారు. సొంత పార్టీ కార్యకర్తల్లో కూడా నమ్మకాన్ని నిలుపుకోలేకపోయిన సజ్జల కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి ప్రశ్నించడం సిగ్గుచేటు అన్నారు. ఇక ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ ఎప్పటికీ విధ్వంసాన్నే కోరుకుంటున్నారని ఆయన చర్యలు స్పష్టం చేస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఎన్ని ఇబ్బందులు వచ్చినా తల్లికి వందనం పథకం అమలుచేశాం.. ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ డబ్బులు అందించాం. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఆదెన్న, తలారి ఆదినారాయణ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మోదీన్, ఏపీ రాష్ట్ర కురుబ సాధికార సమితి సభ్యులు నారాయణస్వామి పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ పంచాయతీ కార్యదర్శుల నిరసన ర్యాలీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** తమ సమస్యలను పరిష్కరించాలని నగరంలో పంచాయతీ కార్యదర్శులు నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ కార్యాలయం నుంచి ర్యాలీగా... సప్తగిరి సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రోజురోజుకు పంచాయతీ కార్యదర్శులపై సర్వేలు, యాప్ ల భారం, ప్రతిరోజు పొద్దున్నే ఆరున్నర గంటలకే పంచాయతీలకు వెళ్లి పారిశు ద్ధ్య పనులు పర్యవేక్షించాలని, ప్రస్తుతం గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులు కూడా బిఎల్వోలుగా నియమించడం తదితర అదనపు పనులను కేటాయించడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, నాగరాజు, రాష్ట్ర నాయకులు శివ మూర్తి, మురళి, రవి కుమార్,రాయదుర్గం నియోజకవర్గం నుంచి భీమేష్, వేణుగోపాల్ రెడ్డి,కొల్లప్ప, తాడిపత్రి నియోజకవర్గం నుంచి మహేష్ కుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,అరుణ్ కుమార్,ప్రతాప్ రాజు, కాసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కేక్ కట్ చేసిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ 36వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం టిఎన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. గురు కుల పాఠశాల నందు పిల్లల తో కలిసి కేక్ కట్ చేయించి, పంచి పెట్టారు. కార్యక్రమంలోతెలుగు దేశం పార్టీ 16వ వార్డ్ బూత్ కన్వీనర్ ఇన్చార్జి కడపల శ్రీనాథ్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె పి సల్మాన్ ఖాన్, రాజు, విజయ్, అనిల్, మధు, నాయకులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య...

### – జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజల గొంతిక అయిన మీడియా స్వేచ్ఛను హరించే విధంగా ఎవరు ప్రవర్తించిన శిక్షార్హులే. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ కార్యాలయం పై కొందరు రాజకీయ నిరుద్యోగులు దాడులకు తెగబడటం హేయమైన చర్య అని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. మహా న్యూస్ ఛానల్ ప్రసారం చేస్తున్న వార్తలు ఆ రాజకీయ పార్టీకి ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలా కాకుండా గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుశ్చర్యలను మహా న్యూస్ ప్రజల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. దాడులతో మీడియా గొంతును అణిచివేయాలని చూస్తే అది వారి భ్రమే అవుతుందని భవాని రవికుమార్ అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులకు తావే లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఆశా కార్యకర్తల నియామకాలకు దరఖాస్తు చేసుకోండి

### – డాక్టర్ రాజేంద్ర

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఆశా కార్యకర్తల నియామకానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని అర్హత, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవా లని స్థానిక పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర తెలిపారు. సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ నేషనల్ హెల్త్ పథకంలో భాగం గా జిల్లాలో రూరల్ పరిధిలో 40, అర్బన్ పరిధిలో నాలుగు మొత్తం 46 మంది ఆశా కార్యకర్తల నియా మకం చేపట్టను న్నారని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు స్థానికులై ఉండాలన్నారు. 30వ తేదీ నుండి 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, 11వ తేదీన మెరిట్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

## పాత్రికేయుడు వినోద్ కుమార్‌ను పరామర్శించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు వినోద్ కుమార్ అనారోగ్యం తో బాధపడుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సి డబ్ల్యూ సి మెంబర్ ఎన్ రఘువీరారెడ్డి శనివారం సాయంత్రం వినోద్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కొలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, డాక్టర్ రవిశంకర్,కాంగ్రెస్ నాయకులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యమే తన్య... పుట్టపర్తి విద్యార్థినికి అమెజాన్‌లో కొలువు..



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ఆడపిల్లలైతేనేం ప్రోత్సహించాలే కానీ ప్రతిభకు ఏమాత్రం తీసిపోము అన్నట్టు నిరూపించింది... విద్యతో ఎంత ఉన్నత స్థాయికి అయినా ఎదగొచ్చు అనేలా శ్రమించి కొలువు సాధించింది ఆ యువతి. పుట్టపర్తిలో రోటీలు తయారు చేస్తూ జీవనం సాగిస్తూ తండ్రి పడుతున్న కష్టాన్ని గుర్తించి క్యాంపస్ సెలక్షన్ లోనే 10 లక్షల రూపాయల వార్షిక వేతనానికి కొలువు సంపాదించి అందరి మన్ననలు పొందుతోంది. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు కాదు కాదు... సమాజానికి వెలుగు అనేలా తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ లో కొలువు సాధించింది పుట్టపర్తికి చెందిన ఓ విద్యార్థిని. పుట్టపర్తికి చెందిన అశు గుప్తా, అరుమి గుప్తా కుమార్తె తన్యా గుప్తా స్థానిక సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఈఈఈ పూర్తి చేసి ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ లో బంపర్ ఛాన్స్ కొట్టేసింది. ఇటీవల వివిధ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్ లో 10 లక్షల వార్షిక వేతనానికి ఉద్యోగాన్ని సాధించింది. చిన్నతనం నుంచి చదువులో చురుగ్గా ఉంటున్న తన్య గుప్తాను తల్లిదండ్రి బాగా ప్రోత్సహించారు. ఒకటి నుంచి పదవ తరగతి వరకు వారధి ఇంటర్నేషనల్ స్కూల్ లో చదివిన తన్య జగరాజుపల్లి వద్ద ఉన్న మంగళకర ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఇంటర్ పూర్తి చేసింది. తర్వాత సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించి క్యాంపస్ ఇంటర్వ్యూలలో తన ప్రతిభ చాటి అమెజాన్ లో కొలువు సంపాదించి సత్తా చాటింది. సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థిని అమెజాన్ లో కొలువు తీరడం పట్ల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలంటూ ప్రశంసల వర్షం కురిపించింది. పుట్టపర్తి వాసుల సైతం మా ప్రాంత విద్యార్థిని ప్రపంచ ఈ కామర్స్ దిగ్గజ కంపెనీ అయిన అమెజాన్ లో కొలువుదీరిందా అంటూ సంబరపడి విద్యార్థిని ప్రతిభను కొనియాడుతున్నారు.

## వైకాపా యువ నాయకుడు నాగరాజు మృతికి సంతాపం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకుడు చిరుతహళ్లి నాగరాజు హృదయ ఘాతం తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప మరియు సర్పంచ్ వాగేష్ వారి సన్నిహితులతో కలిసి వెళ్లి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య, పిల్లలు, తల్లిదండ్రులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, కెంకెర మంజునాథ్ రెడ్డి, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు చిత్తన్న, వైకాపా కోఆప్షన్ సభ్యులు రసూల్ బాషా, మాజీ టెంపుల్ చైర్మన్ గోవిందరాయ, బీడీ నరసింహమూర్తి, కరియన్న స్వామి, మండల ఈసీ మెంబర్లు నంజుండప్ప, ఓ నరసింహారాజు, రాజగోపాల్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 28: మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకుడు చిరుతహళ్లి నాగరాజు హృదయ ఘాతం తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప మరియు సర్పంచ్ వాగేష్ వారి సన్నిహితులతో కలిసి వెళ్లి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య, పిల్లలు, తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, కెంకెర మంజునాథ్ రెడ్డి, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు చిత్తన్న, వైకాపా కోఆప్షన్ సభ్యులు రసూల్ బాషా, మాజీ టెంపుల్ చైర్మన్ గోవిందరాయ, బీడీ నరసింహమూర్తి, కరియన్న స్వామి, మండల ఈసీ మెంబర్లు నంజుండప్ప, ఓ నరసింహారాజు, రాజగోపాల్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### – ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



**.అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ మున్సిపల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఇంజనీర్ సెక్షన్లో పనిచేస్తున్న కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కొన్ని రోజుల నుంచి చేస్తున్నా ప్రభుత్వము స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంవత్సరాలు గడుస్తున్నా కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలు ఎటువంటి స్పందన లేదని కార్మికుల పట్ల ఇలా నిర్లక్ష్యం సరైంది కాదన్నారు. రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్ కార్మికులు సమస్యలపై ఎస్సీ మున్సిపల్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ ఎం ఓబులేసు, ఈశ్వరయ్య, బాలు, రామంజి, సంపత్, నరసింహులు, రామాంజి, గంగాధర, శివ, నరేష్ పాల్గొన్నారు.

## టీడీపీ అనుబంధ కమిటీల ఎన్నిక



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నల్ల మాడ మండల నూత న అనుబంధ సంఘా ల కమిటీలను కోట్ల మంజునాథ రెడ్డి స్వగృహం నందు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాయ లసీమ జోనల్ ఇంచార్జ్ ఎల్ఐసి నరసింహులు, మండల కన్వీనర్ మైలే శంకర, యువ నాయకులు కోట్ల మంజునాథ రెడ్డి, బుట్టి నాగభూష నాయుడు తదితర ఆధ్వర్యంలో ఈ కమిటీలు ఎన్ను కోవడం జరిగింది. నూతనంగా ఎంపిక చేయబడిన కమిటీలు జూలై నెల రెండవ తేదీ నుంచి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలపై వివరించి ప్రభుత్వం చేసిన మంచి పనులను నాయకులు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించడానికి ఈ కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుం దన్నారు. ప్రస్తుతం నూతన కమిటీలలో ఎంపికైన నాయకులు పార్టీ విజయం కోసం కృషి చేసేందుకు ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా పనిచేయా లన్నారు. అప్పుడే పార్టీకి ప్రజల్లో మరింత గుర్తింపు ఉంటుందని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు. కృషి చేయాలన్నారు. అదే విధంగా పార్టీ గౌరవాన్ని వ్యక్తిగత ప్రతిష్టను పెంచే విధంగా కృషి చేయా లని నాయకులు కోరారు.



## హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ ను శనివారం అనంతపురం డిప్యూటీ కమిషనర్ పి.నాగ ముద్దయ్య,ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్ డెంట్ శ్రీరామ్ లు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్లో రికార్డు లను పరిశీలించి, ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య, వారి సిబ్బందితో పలు విషయాలను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలనీ, కల్లు దుకాణల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, కల్తీ కల్లు విక్రయ దారుల మీద పిడి యాక్ట్ నమోదు చేయాలని, కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారుల మీద కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలను, అనుమానితులను బైండోవర్ చేయాలని, రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని, ఎక్కువ కేసులు కల్గిన వ్యక్తుల మీద జిల్లా బహిష్కరణ చెర్యలు చేపట్టాలని తెలుపడమైనది. పరారయినట్టి ముద్దయులను అరెస్ట్ చేయవలసినది గా ఆదేశించారు. ఇతర రాష్ట్ర మద్యం పై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయమన్నారు. మద్యం దుకాణము నందు మద్యం ఎం ఆర్ పి ధరలకు అమ్మాలని, బెల్టు దుకాణాలు మీద కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. మెత్తనాల్ యూనిట్లను ఆకస్మిక తనిఖీ చేసారు.తదనంతరం హిందూపురం మండలం తూమకుంట చెక్ పోస్ట్ ను తనిఖీ నిర్వహించి సిబ్బందికి వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పేర్కొన్నారు.సిబ్బంది చెక్ పోస్ట్ నందు సరిగా విధులకు హాజరు కావడం లేదని రికార్డు లను పరిశీలించి తనకి నిర్వహించారు. సదరు సిబ్బంది విధుల పట్లా అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేసారు.

## పశువుల దాణా పంపిణీ

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే శివరం రైతు సేవ కేంద్రం నందు కూటమి నాయకులు జనసేన నాయకుడు శివకుమార్ యాదవ్ , మాజీ చెరువు ఆయకట్ట అధ్యక్షులు సీతారామప్ప ఆధ్వర్యంలో రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. పశువుల డాక్టర్ జయ కుమార్ ఆదేశాల మేరకు పశువులకు దాణా పంపిణీ జరిగిందని గోపాలమిత్ర భూతేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అటెండర్ గంగాధర్, రైతు రామజ్జ, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.పి.ఆర్. కళాశాలలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్సులు

హిందూపురం మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పూర్తిచేసిన అమ్మాయిల కోసం స్థానిక పట్టణం లోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ లో సర్టిఫికెట్ కోర్సు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.ప్రగతి ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 2 వ తేదీ బుధవారం నుండి ప్రారంభం .సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ కోర్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండు కోర్సులు ఉచితంగా నిర్వహిస్తున్నామని, అయితే రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు చెల్లించ వలసి వుంటుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు తమ పేర్లు నమోదు చేసుకో వలసింది గా కోరారు. వివరాలకు 6303432820, 9959224585 నంబర్లలో సంప్రదించ వచ్చు నని తెలిపారు.

## మహా న్యూస్‌పై బిఆర్ఎస్ దాడులు దారుణం

### మీడియాపై భౌతిక దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం

### జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) ఖండన

అనంతపురం, మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని మహా న్యూస్ కార్యాలయం పై బి ఆర్ ఎస్ కు చెందిన కొందరు దాడులు జరిపి విధ్వంసం సృష్టించటాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) తీవ్రంగా ఖండించింది. ప్రసారం చేసిన వార్తలు విషయం లో అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వడం, చట్టపరంగా లీగల్ నోటీసులు ఇవ్వడం చేయాలి. అలా కాని పక్షం లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు పిర్యాదు చేయడం వంటి మార్గాలు ఉండగా..., అందుకు విరుద్ధంగా గుండాలతో దాడులు చేయించడం ఏమిటని జాప్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. హరిప్రసాద్ లు ప్రశ్నించారు. వార్తలపై అభ్యంతరాలు ఉంటే, వాటిని సాకుగా చూపి ఏకంగా మీడియా కార్యాలయం పై దాడి చేయడం, రౌడీలతో కలిసి ఆస్తులు ధ్వంసము చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇది మీడియా పై బెదిరింపులుగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే దాడులకు పాల్పడిన బి ఆర్ ఎస్ మూక పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మహా న్యూస్ కార్యాలయానికి రక్షణ కల్పించడంతోపాటు, కార్యాలయంలో జరిగిన నష్టాన్ని వారి నుంచే రికవరీ చేయాలని, దాడికి పాల్పడిన వారు అందుకు ప్రేరేపించిన వారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని జాప్ నేతలు కోరారు.

# కురుబలను ప్రత్యేకంగా గణన చేయాలి

### - కురుబ సంఘం నాయకుల డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కేంద్రం జనగణన చేయాలని నిర్ణయించడం అందులో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం నిజంగా స్వాగతించ వలసిన విషయం, ఇందులో భాగంగా గొల్ల/ యాదవులను కురుబ/ కురుమ లను కలిసి కాకుండా కురుబ/ కురుమ లను ప్రత్యేకంగా గణన చేయాలని గొల్లలు/ యాదవులు బిసి -డి లో ఉంటారు. కురుబలు బీసీ- బి లో ఉంటారు. కావున వీరిని కలిసి కాకుండా విడివిడిగా కులగణన చేయాలని, అదే విధంగా కురుబలలో కూడా మదాసి/ మదారి కురువలను ప్రత్యేకంగా కుల గణన చేయాలని శనివారం అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం కోశాధికారి చిరుతల విఠల్ గౌడ్, రాష్ట్ర ఈసీ మెంబర్ దివిటీ సోమశేఖర్,



కురుబ యువత రాష్ట్ర అధ్యక్షులు కృష్ణారెడ్డిపల్లి కాటమయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్, కురుబ యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కప్పల జమదగ్ని , సత్యసాయి జిల్లా కురుబ యువత గౌరవ అధ్యక్షులు పామాల రాజశేఖర్, సత్యసాయి జిల్లా కురుబ యువజన సంఘం అధ్యక్షులు అనిల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## మహా న్యూస్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలి.

### - నియోజకవర్గ చిరు పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జనసైనికులు వెంకటేష్ గుప్తా.



మడకశిర,, మేజర్ న్యూస్:మహా న్యూస్ కార్యాలయంపై రాజకీయ పార్టీలు దాడి చేయడం మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని జనసైనికులు, నియోజకవర్గ చిరు పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీడియాలో ప్రచారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు పై అభ్యంతరాలు ఉంటే తెలపాల్సింది పోయి దాడులకు పాల్పడడం హేయమైన చర్య గా ఆయన పేర్కొన్నారు. మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలన్నారు. ఈ దాడికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు పెన్షనర్స్ భవన్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యస్.వి.చలపతి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో యస్. వి.హాస్పటల్ నేడు స్థానిక జిల్లా పెన్షనర్స్ భవన్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా చైర్మన్ శీలా జయరా మప్పు, అధ్యక్షులు జె. శ్రీనివాసులు శెట్టి, సెక్రెటరీ యు. చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి ఎం ప్రకాష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23తేదీ నుండి ఈరోజు వరకు 160 మంది పెన్షన ర్స్, కుటుంబ సభ్యులు స్థానిక ఎస్ వి హాస్పిటల్ బ్లడ్ శాంపిల్స్ ఇవ్వ డం జరిగిందని, నేడు ల్యాబ్ రిపోర్ట్ తో పాటు వైద్య శిబిరంకు హాజరై, హాస్పటల్ వైద్య బృందం చే చికిత్స అందించబడుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే కందికుంటకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ :కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ 36వ వివాహ వార్షికోత్సవం సంద ర్భంగా శనివారం పలువురు తెలుగు దేశం పార్టీ నాయ కులు, కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేత కేక్ కట్ చేయించి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా బహ వుద్దీన్, కౌన్సిలర్లు కిన్నెల కళ్యాణ్ కుమార్, కిష్టప్ప, మహబూబ్ బాషా, సి ఎ ఇస్మాయిల్, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.